Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 251 | హైదరాబాద్ | శనివారం 25 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# యువతతో గోక్కోవద్దు మోదీజీ! పోరుకు అండ

- యువతరం కుర్చీ అడగలే.. న్యాయం అడిగింది
- ఈ జనరేషన్ సీబీఐ, ఈడీ, ఐటీలకు భయపడదు
- మేకిన్ ఇండియా అడిగితే లీకిన్ ఇండియా ఇచ్చారు
- ప్రధాన్‌తో రాజీనామా చేయించాలి
- మోదీని ప్రశ్నిస్తే కేడీకి కోపమెందుకో?
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 24 : మోడీజీ మీరు పెట్టుకోకూడని యువతరంతో పెట్టుకున్నారని, ఇప్పటికైనా జాగ్రత్త పడండని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. స్వరం మారుతున్నది, నవతరం మారుతున్నది అని కేంద్రం తెలుసుకోవాలన్నారు. శ్రీలంకలో ఈ యువతరం ప్రభుత్వాలను ఉరికించి పాతరేసిందని, అలాంటి యువతరంతో గోక్కోవద్దని హెచ్చరించారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న యువతరాన్ని తీవ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్తానీలు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే విద్యార్థుల వద్దకు వెళ్లి ఇప్పటికే అనేకసార్లు చర్చలు చేసి సమస్యలు పరిష్కరించి ఉండాల్సిందన్నారు. ఇప్పుడు 'బొద్దింకలు'

- మిగతా 2వ పేజీలో






## పేపర్ లీక్ చేస్తే.. 10 ఏళ్ళ జైలు

నెల రోజుల్లో ఎన్టీఏ ప్రక్షాళన

రూ.10 కోట్ల జరిమానా

ముసాయిదా బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

2024 ప్రవేశ పరీక్షల చట్టానికి కీలక సవరణలు

న్యూఢిల్లీ, జూలై 24: పేపర్ లీకులకు పాల్పడే వారికి పదేళ్ల జైలుశిక్ష, దోషులకు రూ.10కోట్ల వరకు జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును శుక్రవారం కేంద్రక్యాబినెట్ ఆమోదించింది. ఇలాంటి కేసుల విచారణను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో మూడు నెలల్లో విచారణ పూర్తిచేసి, శిక్ష వేయనున్నారు. ఈ మేరకు ప్రవేశ

- మిగతా 2వ పేజీలో



## తగ్గేదేలె!

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

కేంద్రమంత్రుల బృందంతో చెప్పిన సీజేపీ

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు కోటి, కేసుల ఎత్తివేతకు కేంద్రం సానుకూలం

జేపీ నడ్డా, జితేంద్రసింగ్‌తో రెండు గంటలపాటు సీజేపీ ప్రతినిధుల చర్చలు

రాజీనామా చేసే ప్రసక్తే లేదు: ప్రభుత్వ వర్గాలు

న్యూఢిల్లీ, జూలై 24: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని, ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గేదేలేదని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) శుక్రవారం ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అలాగే నీట్‌లీక్ వల్ల

- మిగతా 2వ పేజీలో



## క్యూర్ జనావాసాల్లోనే
# ఇందిరమ్మ ఇళ్లు

### నగరానికి దూరంగా ఉంటే పేదల ఉపాధికి ఇబ్బందులొస్తాయి

ఔటర్ లోపల అనువైన ప్రభుత్వ భూములు గుర్తించండి.. అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలోని కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో నిర్మించే ఎల్‌ఐజీ (ఇందిరమ్మ ఇళ్లు) ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించి వాటిని ఈ ఇళ్ల నిర్మాణానికి కేటాయించాలని, ప్రతిగా ఆయా శాఖలకు వేరే చోట స్థలాలు ఇవ్వాలని సూచించారు. జనావాసాలకు దూరంగా ఇళ్లను కేటాయిస్తే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. అలా కాకుండా పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై శుక్రవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణానికి చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు సీఎం దృష్టికి తేగా.. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, సంబంధిత శాఖలకు వేరేచోట స్థలాన్ని కేటాయించాలని సీఎం ఆదేశించారు. సంబంధిత నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శులు ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఎంత ధైర్యం?

విద్యార్థులకు వర్సిటీల హెచ్చరికలపై రాహుల్

నిరసనల్లో పాల్గొనవద్దన్న డీయూ, జేఎన్‌యూ, ఐఐటీ రూర్కీ, మద్రాస్ ఐఐటీ

న్యూఢిల్లీ, జూలై 24: ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న సీజేపీ నిరసనల్లో పాల్గొనొద్దని శుక్రవారం విద్యార్థులను హెచ్చరించిన పలు యూనివర్సిటీలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆగ్రహించారు. 'మీకెంత ధైర్యం' ఉంటే

- మిగతా 2వ పేజీలో




## భారత్‌పై 10% సుంకాలు!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా ఆదేశాలు

ముగిసిన తాత్కాలిక సుంకాల గడువు

అరవై భాగస్వామ్య దేశాలపైనా కొత్త టారిఫ్‌లు

వాషింగ్టన్/న్యూఢిల్లీ: అగ్రరాజ్యం అమెరికా మరోసారి భారత్‌పై టారిఫ్‌ల కొరడా ఝుళిపించింది. బలవంతపు చాకిరితో వచ్చిన ఉత్పత్తులను నియంత్రించే లక్ష్యంతోనే ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించింది. తాజా ఆదేశాలతో అమెరికా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే 99 శాతం వస్తువులపై పది నుంచి 12.5 శాతం టారిఫ్ వర్తిస్తుంది. బలవంతపు చాకిరి ద్వారా వచ్చిన ఉత్పత్తుల ఎగుమతులపై నిషేధం విధిస్తూ చట్టసవరణలు చేసిన కారణంగా భారత్‌పై పది శాతం పన్ను మాత్రమే విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. వాణిజ్య సంస్థల ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ భారత్ లాంటి దేశాలను మరింత ప్రోత్సహించేందుకు పది శాతం టారిఫ్ విధించాలని వాణిజ్య సంస్థల ప్రతినిధులు సూచించారని తెలిపారు. కొత్త టారిఫ్‌లు మొత్తం అరవై దేశాల దిగుమతులకు

- మిగతా 2వ పేజీలో



## 'నీట్'పై దద్దరిలిన పార్లమెంట్

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్

నినాదాలు, ఆందోళనలతో గందరగోళం

వరుసగా ఐదో రోజూ స్తంభించిన పార్లమెంట్

ఉభయ సభలు సోమవారం వరకు వాయిదా

-2లో




-2లో

## సింగరేణి భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

సింగరేణిని లాభాల బాటలో నడిపించడం అందరి బాధ్యత

పోటీ ప్రపంచంలో సింగరేణిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ

కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధితో పాటు క్రిటికల్ మినరల్స్ రంగాల్లోకి విస్తరించాలి

సమిష్టి కృషితో సింగరేణిని మరింత బలోపేతం చేయాలి

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 24**



ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం సంబంధిత అంశాలను పరిశీలించారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జిల్లాలో దాదాపు 90 శాతం పూర్తి అయిందని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో సేకరించి బూత్ స్థాయి అధికారులు యాప్ లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మండలంలోని చిన్న వెంకటాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికలో ఒక ఉపాధ్యాయుడు గైర్హాజరు అయినట్లుగా గమనించి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని, సెలవు పత్రం లేని పక్షంలో షోకాజ్ నోటీసు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సర్పంచ్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల విగ్రహాలను వెంటనే ప్రతిష్ఠించాలి

## మున్సిపల్ కమిషనర్‌కు ఏఐఎఫ్‌బీ వినతి

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 24 :**

మున్సిపల్ కార్యాలయ స్టోర్‌రూమ్‌లో నిరుపయోగంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల విగ్రహాలను వెంటనే పట్టణంలోని జెండా చౌరస్తాలో అనువైన స్థలంలో ప్రతిష్ఠించి ప్రజలకు అంకితం చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు టౌన్ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గుర్తింపుగా ప్రజాధనంతో రూపొందించిన విగ్రహాలు ప్రారంభానికి నోచుకోకుండా స్టోర్‌రూమ్‌లో దుమ్ము పట్టడం బాధాకరమన్నారు. కార్మికుల సేవలకు తగిన గౌరవం కల్పించే ఉద్దేశంతో రూపొందించిన విగ్రహాలను ప్రజలకు కనిపించే విధంగా జెండా చౌరస్తాలో ప్రతిష్ఠించి అధికారికంగా ఆవిష్కరించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవించేలా మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని విగ్రహాల ప్రతిష్ఠాపన, ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్

**(పగడాలరామారావు. ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జులై 24**

బయ్యారం. స్థానిక మండల పరిధి కొత్తపేట గ్రామ పంచాయితీలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేట గ్రామంలో వివిధ ప్రాంతాల్లో సర్వేలు నిర్వహించి అనంతరం జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ పేదలకు ఇండ్లు కేటాయించక పోవడం వలన ప్రజలకు సరియైన నివాస వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దళిత కాలనీలు, తండాలతో పాటు గ్రామంలో సైడ్ డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని, త్రాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. ఉపాధి కూలీలకు ఇస్తున్న మూడువందల రూపాయల్లో రవాణా చార్జీలకే 50 రూపాయలు ఖర్చు అవుతున్నాయని వివరించారు. కూలీ రేట్లు పెంచాలని, గ్రామ పంచాయితీ పరిధిలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లెని యెడల ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బల్లేం ఆనందరావు, కదారి విజయ, మంద దేవదానం, ఇర్రి భిక్షం, ఉల్లోజు మణీ, నాగేందర్, సైదమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఫీజ్ బకాయి... బి జె పి లడాయి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 24.**

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఇట్టేడి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల జిల్లా బిజెపి పార్టీ ఆఫీసులో ఫీజు బకాయి బీజేపీ లడాయి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎట్టెడి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించడం జరిగింది స్కాలర్షిప్ సమస్యలు ప్రభుత్వ కళాశాల సమస్యలు పేద విద్యార్థుల తరఫున మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించమాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మహిళా మార్చ అధ్యక్షురాలు దురిశెట్టి మమత గారు ఎస్ ఐ ఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్ , జగిత్యాల టౌన్ అధ్యక్షులు కొక్కు గంగాధర్ , ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్, జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్ జిల్లా కార్యాలయ కార్యదర్శి జూంబర్తి దివాకర్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటూక సదాశివ్ బీజేపీ జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు నాయకులు పూదరి పవన్, ధీటి వెంకటేష్, పందిరి నాగరాజు వాకిటి తిరుపతి రెడ్డి ఐటీ సెల్ కన్వీనర్ పిస్క రాఘవ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన్ తో పాటు ప్రధాని రాజీనామా చేయాలి

- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జులై 24**



నీట్ పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా రాజీనామా చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సామాజిక వేత్తలు, విద్యార్థి ఉద్యమకారులు గత మూడు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తుంటే, వారిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాషవికంగా లాఠీఛార్జ్ చేయించి, బాష్పవాయువు ప్రయోగింపచేసి, పెల్లెట్ల వర్షం కురిపింపచేసి దమనకాండ సృష్టించిందన్నారు. ఈ అమానుష ఘటనలో ఒక యువతి మృతి చెందగా, వందలాదిమంది నిరసనకారులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజ్ వల్ల మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి ఉద్యమకారులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థి, యువజన, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను విడనాడకపోతే తీవ్రస్థాయి ఉద్యమాలకు తెరలేపుతామని గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏఐఎస్ఎఫ్. పి డి ఎస్ యు, ఎస్ఎఫ్, ఐ,ఎన్ ఎస్ యు ఐ. ఆధ్వర్యంలో విద్యాసంస్థల సంపూర్ణ బంద్.

**(పగడాల.రామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జులై 24**




ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంధు సందర్భంగా స్థానికమండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్. పి డి ఎస్ యు., ఎస్ఎఫ్ఐ., ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలోశుక్రవారం విద్యాసంస్థల బంధు నిర్వహించారు అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్ లోధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మను దగ్నం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్.పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు మునగాల మహేష్, ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర నాయకులు భూక్య శివ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషా మాట్లాడుతూ నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకేజీలపై బాధ్యత వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలకు వారు మద్దతు తెలిపారు.ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఘటనల్లో గాయపడిన విద్యార్థులు, నిరసనకారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసు బలప్రయోగానికి పాల్పడటం బాధాకరమని విమర్శించారు. యువత భవిష్యత్తును నిర్ణయించే పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం కోరడం నేరం కాదని స్పష్టం చేశారు.ఢిల్లీలో జరిగిన ఘటనలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని, అనవసరంగా లేదా మితిమీరిన బలప్రయోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, నిరసనకారుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రశ్నలకు లాఠీచార్జ్ సమాధానం కాదని, ప్రభుత్వం మౌనం వీడి వారి సందేహాలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు శశి కుమార్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు సింహాద్రి,రాజేష్, పి డి ఎస్ యు నాయకులు అక్రమ్ఏ న్ ఎస్ ఎస్ యు ఐ ఎస్ యు ఐ నాయకులు . విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థుల సమస్యలపై బీజేవైఎం సమరభేరి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ జులై 24)**

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'ఫీజుల బకాయి–బిజెపి లడాయి' కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించి, విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు దాదాపు రూ. 15 వేల కోట్లు విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నిధుల విడుదల నిలిచిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, కరీంనగర్ జిల్లాలో కూడా లక్షలాది మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్పులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతూ సతమతమవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఘాటుగా విమర్శించారు విద్యార్థుల అగమ్య గోచరంగా మారుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని, రేవంత్ రెడ్డి పభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, విద్యార్థులకు న్యాయం జరగాలనే సంకల్పంతో బీజేవైఎం ఆధ్వర్యంలో " ఫీజుల బకాయి బిజెపి లడాయి " పేరిట ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ల బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని నిద్ర పోనిచ్చేది లేదని , బీజేవైఎం ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేవైయం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి,గుజ్జ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు నిర్మలా రెడ్డి,సునిత,యువ మోర్చా నాయకులు శశిధర్ రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పెంపు, సంరక్షణ కు కృషి చేయాలి



- వీబి జీ రామ్ జీ లో భాగం గా భూ గర్భ జలాల పెంపుకు వెంటనే పనులు చేపట్టాలి
- మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపెట్టాలి ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి చేద్దాం.

**(వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్) జులై 24**

వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసి పట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి భూగర్భ జలాల పెంపు, సంరక్షణ కు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వీబి జీ రామ్ జీ లో భాగం గా భూ గర్భ జలాల పెంపు కార్యక్రమంపై ఎంపీడీవోలు, , ఏపీఓలతో మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (వీబీ-జీ రామ్‌జీ) పథకం అమలు, జిల్లాలో పటిష్టంగా అమలు కావాలన్నారు భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు ప్రజలందరూ ఇంకుడు గుంతలు నిర్మించేలా యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.వర్షపు నీటి ప్రతి చుక్కను భూమిలోకి పంపించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ,నీటి భద్రత కోసం ఫామ్ పాండ్‌లను, వ్యక్తిగత ఫామ్ పాండ్‌లు, బోరుబావి రీఛార్జ్ పిట్‌లు, వర్మి-కంపోస్ట్ యూనిట్లు, పర్కోలేషన్ ట్యాంకుల నిర్మాణం లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు, కొంటె సాకులతో కాలాన్ని వృధా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు .ప్రతి మండలంలో ఎంపీడీవో ఎంపీవో ఏపీవో సమన్వయంతో పటిష్ట కార్యచరణ ద్వారా పూర్తి చేయాలన్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కోవడానికి ప్రభుత్వ పరంగా మన వంతు సహకారం అందించాలని రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల,ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏ పీ ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల లో హే చికితా సినిమా సందడి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 24.**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నగునూర్ లచ్చక్కపేట గ్రామానికి చెందిన ధనరాజ్ లెక్కల దర్శకత్వంలో నిర్మించిన హే చికితా చిత్రం తెలంగాణ వ్యాప్తంగా థియేటర్ల లో శుక్రవారం నాడు విడుదలై జగిత్యాల బాలాజీ టాకీస్ లో విడుదలైన సందర్భంగా దర్శకుడు ధనరాజ్ లెక్కల మిత్రులు టాకీస్ ముందు బాణాసంచా కాల్చి, స్వీట్ పంపిణీ చేసి సందడి చేశారు. రైతు సమస్య ఇతివృత్తంగా నిర్మించిన చిత్రాన్ని జగిత్యాల జిల్లా వాసులు తిలకించాలని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు, టాకీస్ యాజమాని పుల్లయ్య పిలుపునిచ్చారు. ఈ చిత్రంలో జగిత్యాల జిల్లా కు

చెందిన కళాకారులు అంజి మామ, ముక్కు అజయ్, పోలీస్ మల్లన్న, మమత దేశవేని, మయూరి, గెటప్ శ్రీనివాస్ చారి, రాపర్తి రవి, రామన్న పేట రాజన్న తదితరులు నటించారు. ఈ కార్యక్రమంలో యువ దర్శకుడు లైశెట్టి ప్రవీణ్, రాజా రామ్ మోహన్ రెడ్డి, ఆకుల వెంకటేష్ గౌడ్, ప్రదీప్ వొల్లాల తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సుజాతనగర్ పర్యటన నేడు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 24 (ప్రజా తీర్పు)**



సుజాతనగర్: రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర శనివారం సుజాతనగర్ మండలంలో పర్యటించనున్నారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నూతన జెండా దిమ్మెలను ఆవిష్కరించి, పార్టీలో చేరికలను స్వాగతించి, అనంతరం జరిగే సభలో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా సాయంత్రం 4:30 గంటలకు సింగభూపాలెం గ్రామంలో, 5:30 గంటలకు కొత్త అంజానాపురం గ్రామంలో, 6:00 గంటలకు రూప్లతండాలో జెండా దిమ్మెలను ఆవిష్కరించి సభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పత్రికా విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్ కోరారు.



## ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 24**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్,ఏసీపీ కిరణ్ కుమార్,సీఐ దేవయ్య పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని సూచించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్,మాట్లాడుతూ,

సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ,వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సిబ్బంది విధి నిర్వహణను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.భూ వివాదాలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా, నిజాయితీతో విచారించి, చట్టబద్ధంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తులపై అనవసరంగా బలప్రయోగం చేయరాదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మేరకే చట్టబద్ధమైన బలాన్ని వినియోగించాలని సూచించారు. నేరాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో ప్రివెంటివ్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు నిర్వహించాలని, సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు.ప్రతి సర్కిల్‌లో సమస్యలు తలెత్తకముందే వాటిని గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.నేరాల దర్యాప్తులో వస్తున్న తాజా పరిణామాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని,ముఖ్యంగా ఎస్ఐ స్థాయి నుంచి పైస్థాయి అధికారులందరూ సీసీటీఎన్ఎస్, సమాచార సాంకేతికత (ఐటీ),ఆధునిక పోలీసింగ్‌లో,వినియోగిస్తున్న సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో సాంకేతికత వినియోగం మరింత పెరుగుతుందని, ప్రమోషన్లతో బాధ్యతలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి అధికారి తమ సాంకేతిక నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్) అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రతి పిటిషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారుల వివరాలను సమగ్రంగా ధృవీకరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషనర్‌తో మర్యాదపూర్వకంగా, ఓర్పుతో వ్యవహరించి,చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పాక్షికంగా వ్యవహరించి, చట్టబద్ధంగా ప్రజలకు న్యాయం చేయడమే ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

- నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి : బీఎస్పీ

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 24 :**




నీట్ పేపర్ లీకేజీ ఘటనతో పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జోనల్ ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిరసన చేపట్టిన విద్యార్థులకు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి పూర్తి మద్దతు ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జి క్యాదాసి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బొందాలు, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బోంకూరి దుర్గయ్య, మంథని ఇన్‌చార్జి జనగామ రవికుమార్, రామగుండం ఇన్‌చార్జి జింక ఉదయ్, అధ్యక్షుడు జనగామ లింగయ్య, జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత, పెద్దపల్లి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బోయిని రంజిత్, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, కోశాధికారి మల్లారపు రవీందర్, పెద్దపల్లి నియోజకవర్గ మహిళా కన్వీనర్ కల్వల శోభ, పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద, నాయకులు పల్లె సుమన్, ఎల్లస్వామి, రఘువీర్, సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

### దిష్టిబొమ్మ దహనం చేసిన సిపిఎం నాయకులు

**సుజాతనగర్, జూలై 24 (ప్రజా తీర్పు)**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు ఉద్యోగాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేసేందుకు లాఠీచార్జీలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడినందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమానికి బచ్చలకూర శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ నిరసనలో నర్రా శివరామకృష్ణ, కాత్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, చిమట వెంకటేష్, మంచాల శ్రీను, రాసాల హనుమంతురావు, కాసు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహరావు, శోభన్, బంగారి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో ఎలాంటి ఫుడ్ పాయిజాన్ కాలేదు

- ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీధర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 24**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో బుధవారం సాయంత్రం ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులకు ఎటువంటి ఫుడ్ పాయిజన్ లాంటిది జరగలేదని, కేవలం విద్యార్థినులకు అజీర్తి సమస్యల వల్ల వాంతులు వచ్చి, కడుపునొప్పి సమస్యలు వచ్చాయని వారందరికీ పాఠశాలలోనే ప్రథమ చికిత్స అందించినప్పటికీ పిల్లల ఆరోగ్య దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే వారిని ఆసుపత్రిలో చేర్పించినట్టు, విద్యార్థినులపై ఆసుపత్రిలో నిర్వహించిన టెస్ట్ ఫలితాలన్నీ నెగటివ్ గానే వచ్చాయని అందులో కూడా ఎక్కడ ఎలాంటి ఫుడ్ పాయిజన్ ఆనవాలు లేకపోవడం, తరువాత కూడా వారికి ఎటువంటి ఇబ్బందులు లేని కారణంగా ఆసుపత్రి వర్గాలు కూడా వారిని 12 నుంచి 14 గంటల్లోనే డిశ్చార్జ్ చేసి పాఠశాలకు పంపడం జరిగిందని, ప్రస్తుతం విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండడమే కాక వారందరినీ సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ సేరు శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియచేసారు. గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ గారి ఆదేశాల మేరకు 23వ తేదీ ఉదయాన్నే డిఎంహెచ్వో నరేందర్ రాథోడ్ గారు పాఠశాలలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసురామ్ గారు పాఠశాలను సందర్శించి కిచెన్ పరిసరాలు మరియు స్టోరేజ్ రూమ్ పరిశీలించి, పాఠశాలలోని పరిస్థితి సమీక్షించడమే కాక కొన్ని ఫుడ్ శాంపిల్స్ ని టెస్టింగ్ కి పంపడం జరిగింది. టెస్టింగ్ లో ఏమైనా తేడాలు గుర్తించినట్లయితే సంబంధిత స్టాఫ్ మీద ఖచ్చితంగా చర్యలు చేపడతామని జరిగిన సంఘటన మీద పూర్తి రిపోర్ట్ ని సంబంధిత జిల్లా మరియు సొసైటీ అధికారులకు పంపించామని వారి తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్సీవో సేరు శ్రీధర్ తెలియజేశారు.

## జుజ్జురు తండ లో కొత్తగా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక...

- స్థానిక సర్పంచ్ భానోత్ శిరీష - మధు,డాక్టర్ వింగ్
- రాష్ట్ర కార్యదర్శి డా.వీరన్న నాయక్ ల సహకారంతో...
- జుజ్జురు తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ధారావత్ నరేష్...

**కురవి జులై 24(ప్రజా తీర్పు విలేఖరి):**



మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్.ఉమా మురళీ నాయక్ మరియు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం ఆదేశాలతో జుజ్జురు తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ధారావత్ నరేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భానోతు శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీరితో పాటు కొత్తగా కార్యవర్గశీ ఎన్నిక చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు గా భానోత్ రవి,దారావత్ మంగీలాల్,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దారావత్ మోతిలాల్,దారావత్ మాన్సింగ్,కార్యదర్శి గా భానోత్ జెత్యా,ప్రధాన కార్యదర్శి గా ధారావత్ శ్రీరామ్,అదే విధంగా గ్రామ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్,వార్డు సభ్యులు భానోత్ సురేష్,జుజ్జూర్ తండా గ్రామ యూత్ అధ్యక్షులు ధారావత్ ప్రమోద్,యూత్ ఉపాధ్యక్షులు భానోతు సురేందర్ లు గా వీరితో పాటుగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నేతలు

**రామడుగు, జూలై 24 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ రామడుగు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శుక్రవారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నేతలు ప్రదర్శించిన తీరును దేశ ప్రజలు గమనించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఉనికిని చాటుకునేందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వేముల రమేష్, వంచ మనోజ్, ఉపసర్పంచ్ బీర్ల వినోద్, నాయకులు పురేళ్ల రాజశేఖర్, కారుపాకల నరేష్, బన్నీ, రాకేష్, మణి, గంగరాజు, రాయుడు, రాజు పాల్గొన్నారు.



## కె టి ఆర్ జన్మదినం సందర్బంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్లు పంపణి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) జులై 24**

టేకులపల్లి :బిఆర్ స్.పార్టీ వర్కింగ్.ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు 50వ పుట్టినరోజు సందర్భంగా టేకులపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రైమరీ స్కూలు పిల్లలకి మరియు ముత్యాలంపాడు హాస్పిటల్ లో రోగులకి పళ్ళు బ్రెడ్డు పాలు ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో బేతంపుడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు జిల్లా నాయకులు భూక్య దల్ సింగ్ నాయక్ టేకులపల్లి సర్పంచి మండల ప్రధాన కార్యదర్శి బోడ బోడ బాలు నాయక్ మాజీ ఎంపిటిసి జాలాది అప్పారావు జిల్లా నాయకులు బానోతు రామా ఉద్యమకారులు తేజావత్తు రవి కుమ్మరి కిరణ్ కుమార్ రాంపురం సర్పంచి బర్మావత్ శివ నాయక్ మహిళా మండల అధ్యక్షురాలు ఆమడ రేణుక నాగభూషణం స్వరూప లఖపతి నామాల బిక్షం యూత్ మండల ప్రధాన కార్యదర్శి బుర్రి వెంకటేశు మాజీ సర్పంచ్ సురేందర్ నాయక్ బానోతు రవి ముచ్చ జయరాజు లక్పతి తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



## వీధి వ్యాపారులతో యువజన నాయకులు ముఖాముఖి

**నర్సంపేట రూరల్, జూలై 24, ప్రజా తీర్పు ప్రతినిధి:**

అఖిల భారత యువజన కాంగ్రెస్ మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు ఇంచార్జీ ఖలీద్ అహమ్మద్ పిలుపు మేరకు వరంగల్ లోనిర్వహిస్తున్న "అర్బన్ ఎంప్లాయిమెంట్ జస్టిస్ క్యాంపెయిన్" లో భాగంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జీ రోషినీ జస్వాల్ తో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ మరియు వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ తో కలిసి పర్యటించి వీధి వ్యాపారుల కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగాయువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున వారికి సంఘీభావం తెలిపి అంగీకరణ పేరుతో పేదల జీవనోపాధిని నాశనం చేసే చర్యలు వెంటనే నిలిపివేయాలని నోటీసులు ఇవ్వకుండా వీధి వ్యాపారులను బలవంతంగా కాల్ చేయించడం అత్యంత అమానుష చర్య అని వారు తీవ్రంగాఖండించారు దేశవ్యాప్తంగా సుమారు ఒక కోటి మంది వీధి వ్యాపారులు తమ కుటుంబాల జీవనోపాధి కోసం శ్రమిస్తున్నారని పేర్కొంటూ, స్ట్రీట్ వెండర్స్ (జీవనోపాధి రక్షణ మరియు వీధి వ్యాపార నియంత్రణ) చట్టం--2014 అమలులో ఉన్నప్పటికీ అనేక పట్టణాల్లో సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. చట్టాన్ని అమలు చేయకుండా బలవంతపు ఖాళీ చేయింపులు చేపట్టడం రాజ్యాంగం కల్పించిన జీవన హక్కును ఉల్లంఘించడమేనని మీది వ్యాపారులను కాలు చేయించే ముందు తప్పనిసరిగాచట్టబద్ధమైన ముందస్తు నోటీసులు ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్ మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్

**(వినోద్, కిసర, మేడ్చల్ జిల్లా ప్రజా తీర్పు) జులై 24**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల నమోదు, తల్లి-శిశు ఆరోగ్య సేవలు, క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమం, ఔషధాల లభ్యత వంటి అంశాలపై ప్రత్యే కంగా పరిశీలిం చారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న 4వ ఏఎన్‌సీ (ూచీజ) నమోదు రిజిస్టర్లను పరిశీలించిన డా. ఆనంద్, గర్భిణీల వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, ప్రతి గర్భిణీకి నిర్ణీత సమయానికి అన్ని పరీక్షలు నిర్వహించి నాణ్యమైన గర్భధారణ సేవలు అందించాలని సూచించారు. అలాగే ఏఎన్‌సీ ప్రొఫైళ్లను పరిశీలిస్తూ, ప్రతి గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గర్భిణీలు మరియు ఇతర లబ్ధిదారుల ఫాలోఅప్ సేవలపై సమీక్ష నిర్వహించిన ఆయన, నమోదైన ప్రతి కేసును క్రమం తప్పకుండా అనుసరించి ఆరోగ్య ఫలితాలు మెరుగుపడేలా చూడాలని ఆదేశించారు. అనంతరం క్షయవ్యాధి (ుదీ) కార్యక్రమం కింద రోగుల నుండి తీసుకుంటున్న సమ్మతి పత్రాల (ుదీ జశీఅంవత్ ఖీశీతీఎం) నిర్వహణను పరిశీలించి, అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు రోగులకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసిన డా. ఆనంద్, అవసరమైన మందులు తగిన నిల్వలో ఉండేలా చూడాలని, రోగులకు వైద్యుల సూచనల మేరకు మందులు సమయానికి అందించాలని సూచించారు. ఔషధాల నిల్వ, పంపిణీ ప్రక్రియలు పారదర్శకంగా మరియు క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని పేర్కొన్న డా. ఆనంద్ గారు, ప్రజలకు అందుబాటులో, బాధ్యతాయుతంగా ఆరోగ్య సేవలు అందించడం ప్రతి ఆరోగ్య సిబ్బంది కర్తవ్యమని అన్నారు.

# సౌత్ ఆఫ్రికా దేశంలోని మూడు ప్రధాన రాష్ట్రాల్లో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

- బి ఆర్ ఎస్. ఎన్ ఆర్ ఐ సౌత్ ఆఫ్రికా నాయకులు గుర్రాల నాగరాజు అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ )జూలై 24**



భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్50వ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సౌత్ ఆఫ్రికా ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాలు దక్షిణాఫ్రికాలోని మూడు ప్రధాన రాష్ట్రాల్లో ఘనంగా విజయవంతమయ్యాయి. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సౌత్ ఆఫ్రికా నాయకులు నాగరాజు గుర్రాల ఆధ్వర్యంలో గౌటెంగ్ జోహన్నెస్‌బర్గ్ వెస్టర్న్ కేప్ కేప్‌టౌన్ క్వాజులు-నటాల్ పియెటర్‌మారిట్జ్‌బర్గ్ రాష్ట్రాల్లో ఒకే రోజు, ఒకే సమయంలో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కేటీఆర్ 50వ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా అనాథాశ్రమాలను సందర్శించి చిన్నారులకు బియ్యం, కిరాణా సరుకులు, ఆహార పదార్థాలు, పరిశుభ్రత సామగ్రి, ఇతర నిత్యావసర వస్తువులతో పాటు ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో కొనసాగుతున్న చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వెచ్చని దుప్పట్లను పంపిణీ చేశారు. చిన్నారులతో సమయం గడుపుతూ వారితో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించి ఆనందాన్ని పంచుకున్నారు.

జోహన్నెస్‌బర్గ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జె ఎం పి డి విశేష సహకారం అందించాయి. వారి సహకారంతో కార్యక్రమాలు అత్యంత క్రమబద్ధంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మరియు జె ఎం పి డి అధికారులకు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సౌత్ ఆఫ్రికా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. రాష్ట్రాల వారీగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు జోహన్నెస్‌బర్గ్ గౌటెంగ్ అరవింద్ ప్రసాద్ చీకోటి ఆధ్వర్యంలో ఈ ఐదు సేవా సంస్థల్లో చిన్నారులకు వెచ్చని దుప్పట్లు, నిత్యావసర వస్తువులు, ఆహార సామగ్రి మరియు పరిశుభ్రత కిట్లు పంపిణీ చేశారు.

కేప్‌టౌన్ వెస్టర్న్ కేప్ చేతన్ కొరబోయిన ఆధ్వర్యంలో దర్భన్విల్ ఈ సేవా సంస్థలో చిన్నారులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు మరియు వెచ్చని దుప్పట్లు పంపిణీ చేసి కేటీఆర్ జన్మదినాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. పియెటర్‌మారిట్జ్‌బర్గ్ క్వాజులు-నటాల్ సంతోష్ కుమార్ ధీకొండ ఆధ్వర్యంలో ఈ సేవా సంస్థలో కూడా చిన్నారులకు అవసరమైన వస్తువులు పంపిణీ చేసి, వారి అవసరాలను తెలుసుకుంటూ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. దక్షిణాఫ్రికాలోని మూడు ప్రధాన రాష్ట్రాల్లో ఒకే రోజు ఈ కార్యక్రమాలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. వందలాది మంది చిన్నారులు ఈ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందారు. సేవే పరమోన్నతమైన వేడుక అనే సందేశాన్ని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సౌత్ ఆఫ్రికా ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పింది. ఈ సందర్భంగా నిర్వహించిన కేటీఆర్ 50వ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ వాసులు మరియు తెలుగు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా నరేందర్ రెడ్డి, అరవింద్ ప్రసాద్ చీకోటి, సాయి కిరణ్ నల్లా, రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ బెల్లి, పూరె వంశీ, లక్ష్మణ్ రెడ్డి, విక్రమ్ పెట్లూరు తదితరులు పాల్గొని కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సౌత్ ఆఫ్రికా నాయకులు నాగరాజు గుర్రాల మాట్లాడుతూ, కేటీఆర్ 50వ జన్మదినాన్ని సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆయన ప్రజాసేవ, మానవతా విలువలు, సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచనకు స్ఫూర్తిగా దక్షిణాఫ్రికాలోని మూడు ప్రధాన రాష్ట్రాల్లో ఒకేసారి ఈ కార్యక్రమాలను నిర్వహించాం. ప్రస్తుతం కొనసాగుతున్న చలికాలంలో చిన్నారులకు వెచ్చని దుప్పట్లు, నిత్యావసర వస్తువులు, ఆహార సామగ్రి అందించడం ద్వారా వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకురాగలిగాం. అదే కేటీఆర్ కి మేము అందించే నిజమైన జన్మదిన కానుక. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మిడ్రాండ్ ఎస్ ఎ పి ఎస్. జె ఎం పి డి అన్ని సేవా సంస్థల నిర్వాహకులు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సౌత్ ఆఫ్రికా సభ్యులు, తెలంగాణ వాసులు, తెలుగు సంఘాల నాయకులు మరియు స్వచ్ఛంద సేవకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సౌత్ ఆఫ్రికా భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, యువత సాధికారత, సామాజిక సేవ మరియు సంక్షేమ కార్యక్రమాలను ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తూ సమాజానికి సేవ చేయడానికి కట్టుబడి ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.



## జీవో 25కు వ్యతిరేకంగా ఎస్ జిటీయూ నిరసన

**పెద్ద కొడప్గ్ ల్ /జులై 24(ప్రజా తీర్పు ):**

పెద్ద కొడప్గ్ ల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల ఎస్జీటీల సమగ్ర వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భోజన విరామ సమయంలో ఎస్జీటీయూ ఆధ్వర్యంలో జీఓ నెం.25కు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్జీటీయూ ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ మాట్లాడుతూ.. విద్యాశాఖకు పునాది అయిన ప్రాథమిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దానిని బలహీనపరిచే నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు.అరకొర వసతులు, తగినంత మంది ఉపాధ్యాయులు లేకుండా నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.హైస్కూల్స్ తరహాలో ప్రాథమిక పాఠశాలలకు కూడా పూర్తి స్థాయి స్టాఫ్ ప్యాటర్న్ మంజూరు చేయాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జీఓ--25ను సవరించి, బోధనతో పాటు బోధనేతర పనుల భారం తగ్గించాలని, సరైన మౌలిక వసతులు, తగిన సిబ్బందిని అందించాలని కోరారు.అధిక పనిభారం కారణంగా ఉపాధ్యాయులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్జీటీ ఉపాధ్యాయులు నరేష్, హన్మాండ్లు, సుందర్, విజయ్, రాజు, శ్రీకాంత్, స్రవంతి, శోభ, ప్రియాంక, సౌమ్య, హారిక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న సురభి నవీన్

**కోరుట్ల జూలై 24 ప్రజాతీర్పు**



పట్టణంలో పెద్దాపూర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రథయాత్రలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ రథయాత్రలో బీజేపీ మెట్‌పల్లి పట్టణ కౌన్సిలర్లు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కృష్ణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దండు లక్ష్మి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట టౌన్ జూలై 24 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి ఫౌండర్ దండు చిరంజీవి ముదిరాజ్ తల్లి దండు లక్ష్మి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు తోటకూర రాజు యాదవ్, జినుకల విజేందర్ ముదిరాజ్, నర్సంపేట పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు పెసరు రాజన్న, రాష్ట్ర నాయకులు పులి సదానందం ముదిరాజ్, సింగారపు రామకృష్ణ, శ్రీనివాస్, పోలుదాసరి రమేష్, ముద్రబోయిన రమేష్, కుమారస్వామి, ప్రహ్లాద్, లోకేశ్వర్, బోడ కుమార్, తాడెం వినయ్, రాజు, డివిజన్ అధ్యక్షుడు ముద్రబోయిన రమేష్, ఓరుగంటి తిరుపతి, జట్టబోయిన రాజు, దండు నరసయ్య, ఎద్దు కృష్ణ రాజు, నరారి సంపత్, బైరి రఘు, దండు రవి పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరొకరికి గాయాలు

**జమ్మికుంట, జులై 24 ప్రజాతీర్పు**



అజాగ్రత్తగా ద్విచక్ర వాహనాన్ని మళ్లించడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన జగ్గయ్యపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది.బాధితుడు, పోలీసుల వివరాల ప్రకారం... జమ్మికుంట గ్రామానికి చెందిన రావికంటి వినయ్ కుమార్ 45, కుమారుడు రావికంటి సుజల్ (18) తన మిత్రుడు అభిడి అశ్విత్ రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి తో కలిసి ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనిపై జగ్గయ్యపల్లి గ్రామానికి వెళ్లారు. గురువారం జూలై 23 సాయంత్రం సుమారు 6.00 గంటల సమయంలో పని ముగించుకుని తిరిగి వస్తుండగా, జగ్గయ్యపల్లి గ్రామ శివారులోని పెట్రోల్ పంప్ వద్ద గరికెన కామేశ్వరరావు అనే వ్యక్తి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా అకస్మాత్తుగా తన ద్విచక్ర వాహనాన్ని పెట్రోల్ పంప్ వైపు తిప్పాడు.ఈ క్రమంలో అశ్విత్ నడుపుతున్న బైక్, కామేశ్వరరావు వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు కిందపడిపోయారు.ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న అశ్విత్ ఎడమ భుజం, ఎడమ చేతికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. వెనుక కూర్చున్న సుజల్ ఎడమ కన్ను వద్ద, తల వెనుక భాగంలో బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.మృతుని తండ్రి రావికంటి వినయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టులకు అండగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్

**కూకట్ పల్లి, జూలై 24 (ప్రజాతీర్పు):**




జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. కూకట్ పల్లిలోని ఏ ఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం రోజు కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ నిర్వహించారు. ఆ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా జర్నలిస్టులను మోసం చేసింది అన్నారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యమత్యం తోనే అన్ని సాధ్యమవుతాయన్నారు. జర్నలిస్టులను విడదీయడం వల్ల వారి సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగే విధంగా ఇతర సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వంతోపాటు వారితో కుమ్మక్కైన జర్నలిస్టు సంఘాల ఎత్తులను చిత్తు చేసే విధంగా భవిష్యత్తులో వ్యూహాత్మక పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యత లోపించడం వల్ల కూకట్ పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఇప్పటికే చాలా వరకు నష్టపోయారని గుర్తు చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం కూకట్ పల్లి నియోజకవర్గ కమిటీని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిగా.. అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షులుగా బొమ్మ గోపి, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్, సైదులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ రవికుమార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్.

**జమ్మికుంట, జూలై 24 ప్రజాతీర్పు**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలో శుక్రవారం పార్టీ శ్రేణుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మాజీ చైర్మన్, కౌన్సిలర్లు,పలువురు ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఉల్లంపల్లి లో భూభారతి పై అవగాహన కార్యక్రమం

## గ్రామంలోని విస్తీర్ణం వివరాలను వెల్లడించిన అధికారులు

**హుస్నాబాద్ జులై 24 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామం కరీంనగర్ జిల్లాలోనే భూ రీ సర్వేకు పైలెట్ గ్రామంగా ఎంపికైన విషయం విధితమే. కాగా శుక్రవారం ఉల్లంపల్లి గ్రామంలో భూ భారతి రీ సర్వే అవగాహన సదస్సు నిర్వహించారు. చిగురు మామిడి మండల తహసిల్దార్ కనకయ్య ఆధ్వర్యంలో జరిగిన భూ భారతి రీ సర్వే అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా ఆర్డిఓ శ్రీమతి షర్మిల హాజరయ్యారు.ఏడి కిషన్ రావు, డి ఐ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్మోహన చారి, మండల సర్వేయర్ బాలమురళీకృష్ణ, ఏఎంసి చైర్మన్ తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ అల్వాల్ శంకర్ ఆర్ ఐ నాగరాజు, జిపిఓ పాల్గొన్నారు. ఆర్డిఓ శ్రీమతి షర్మిల భూ భారతి రీ సర్వే ముఖ్య ఉద్దేశాన్ని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఉల్లంపల్లి గ్రామంలో ఉన్న భూమి స్తీర్ణం, సర్వే నంబర్లు, గ్రామ కంఠం విస్తీర్ణం, పట్టా భూమి వివరాలు వెల్లడించారు. గ్రామంలో ఉన్న మొత్తం సర్వే నంబర్లు 294, పూర్తి విస్తీర్ణం 1475.01ఎ, ప్రభుత్వ సర్వే నంబర్లు 11, ప్రభుత్వ భూమి విస్తీర్ణం 234.18, గ్రామ కంఠం విస్తీర్ణం 9.17ఎ, మొత్తం పట్టా సర్వే నంబర్లు 283, మొత్తం పట్టా విస్తీర్ణం 1240.23ఎ వంటి వివరాలను గుర్తించినట్లు చెప్పారు. ప్రతి సర్వే నెంబరు మరియు ప్రతి విస్తీర్ణంకు రీ సర్వే చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు వివరణ ఇచ్చారు. అలాగే భూ సమస్యలపై కొంతమంది రైతులు ఆర్జీలు సమర్పించగా స్వీకరించి తగిన విధంగా న్యాయం చేస్తామని చెప్పారు.



# బేటీ బచావో - బేటీ పడావో నిధులతో బాల భవన్ విద్యార్థులకు హైదరాబాద్ విహారయాత్ర

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 24**

మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా సాధికారత కేంద్రం (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) ఆధ్వర్యంలో, 'బేటీ బచావో – బేటీ పడావో' నిధులను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాలతో బాల భవన్ విద్యార్థినుల కోసం హైదరాబాద్ విహారయాత్ర ఏర్పాటు చేశారు. ఈ విహారయాత్రకు బయలుదేరుతున్న బాల భవన్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా ఆయన ఛాంబర్ లో శుక్రవారం విద్యార్థినులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి, మానసిక ఉల్లాసానికి ఇటువంటి విహారయాత్రలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా విద్యార్థులు చారిత్రక, సాంస్కృతిక మరియు విజ్ఞాన సంబంధిత ప్రాంతాలను సందర్శించి కొత్త విషయాలను నేర్చుకోవాలని ఆకాంక్షించారు. ఆడపిల్లల చదువు, సాధికారతే లక్ష్యంగా 'బేటీ బచావో – బేటీ పడావో' కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె నర్సింహారావు , ఏసీడీపీవో కిరణ్మయి, డీసీపీవో రవికుమార్ మహిళా సాధికారత కేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య మరియు సిబ్బంది, బాలభవన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫుడ్ డెలివరీలోకి ఫ్లిప్‌కార్ట్!

దేశీయ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి రావడానికి వాల్‌మార్ట్‌కు చెందిన ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగానే వచ్చే నెల రోజుల్లో ఓ పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాతే సాధ్యాసాధ్యాలను పరిశీలించి దేశవ్యాప్తంగా సేవల విస్తరణపై ఓ నిర్ణయం తీసుకుంటామని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈవో కల్యాణ్ కృష్ణమూర్తి ఓ ప్రముఖ జాతీయ దినపత్రికకు స్పష్టం చేశారు. ఇదే జరిగితే ఈ రంగంలో ఇప్పటికే ఉన్న జొమాటో, స్విగ్గీ వంటి ప్రధాన సంస్థలకు ఫ్లిప్‌కార్ట్ నుంచి గట్టి పోటీ ఎదురవగలదన్న అంచనాలున్నాయి.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం... ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

**హుస్నాబాద్ జులై 24 రవీందర్ ప్రజా తీర్పు**



చత్రపతి సాహుజి మహారాజ్ జయంతి జూలై 26 రిజర్వేషన్స్ డే సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో బహుజన సేన ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్ అన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి రానున్నట్లు చెప్పారు. బీసీ కులాల విముక్తి పూలే ,సాహుజి మహారాజ్ ,బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం ,దళిత క్రైస్తవుల సమస్యలు గత దశాబ్దన్నర కాలంగా భారతదేశంలో అణచివేయబడ్డ వర్గాలకు రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లు నిర్వీర్యం చేయబడ్డాయని పేర్కొన్నారు.78 సంవత్సరాలు గడుస్తున్నా భారత దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీల పైన దళిత బడుగు బలహీన వర్గాల పైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, మర్డర్లు, మానభంగాలు, కులాహంకార హత్యలు, రాజకీయ హత్యలు, మతపరమైన ఘర్షణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ ప్రాంతాలలో దాడులు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి రోజు మహిళలు , మైనర్ బాలికలను అత్యాచారాలు చేయడం వాటిపైన ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని అటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన డిమాండ్ చేశారు. చత్రపతి సాహుజి మహారాజ్ 1874 సంవత్సరంలో జూన్ 26 న మహారాష్ట్రలో జన్మించాడని, 1894లో కొల్లాపూర్ చక్రవర్తి అధికారంలోకి వచ్చి, తన ప్రభుత్వం ద్వారా 1902 సంవత్సరంలో దేశంలో మొదటిసారిగా వెనుకబడిన కులాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలుపరిచి, 1901 లో జైన్ హాస్టల్ విక్టోరియా బరారి హాస్టల్ ,1906 లో మహమ్మదీయ విద్యార్థుల హాస్టల్, 1908లో మిస్ క్లర్క్ హాస్టల్ ప్రారంభించిన రిజర్వేషన్ పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో బహుజనులు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రధాన కారకులని, నూటికి 85శాతం గా ఉన్న ఈ బహుజనులు సమాజంలో మనుషులుగా జీవిస్తున్నారంటే విద్యా ,ఉద్యోగాలు చేస్తున్నారంటే దానికి కారణం సాహూజి కృషి ఫలితం అన్నారు. బహుజన సేన ఆధ్వర్యంలో జులై 26న రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించే పూలే ,సాహుజి ,అంబేద్కర్ల ఆలోచన ఈ సమాజంలో తీసుకెళ్లడానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జులై 26 న సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.పూలే ,సాహు ,అంబేద్కర్ ఆలోచనలే బీసీ కులాల విముక్తికి మార్గమని,అదేవిధంగా ఈ డబ్ల్యూ ఎస్ , దళిత క్రైస్తవ సమస్యలపైన ,రిజర్వేషన్ల పైన చాలా లోతైన చర్చ చేయడం జరుగుతుందన్నారు.కావున విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు ,నిరుద్యోగులు, కవులు, కళాకారులు, అంబేద్కర్ లిస్టులు,మహనీయుల ఆలోచన విధానం పై నడుస్తున్న విద్యావంతులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ తాడూరి కృష్ణ ,బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ సంఘం నాయకులు పొన్నాల వినోద్ కుమార్ ,ఎనగందుల సంపత్ ,వంతడుపుల తిరుపతి ,వంతడుపుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉద్యమానికి కాంగ్రెస్ అండ.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు

**మంథని, జూలై-24 (ప్రజాతీర్పు)**



దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆడుకుంటోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు విమర్శించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, పేపర్ లీకేజీలు, అవకతవకలు నిత్యకృత్యంగా మారాయని ఆరోపించారు. దేశ యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం కనీసం పోటీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించలేకపోయిందని విమర్శించారు. ప్రధాని మోదీ అసమర్థ పాలన కారణంగానే విద్యార్థులు, నిరుద్యోగులు రోడ్లపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పరీక్షల నిర్వహణలో వరుసగా జరుగుతున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని శ్రీనుబాబు డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని, వారి భవిష్యత్తును నీరుగార్చిన కేంద్ర ప్రభుత్వానికి పదవిలో కొనసాగే హక్కు లేదన్నారు. విద్యా, ఉద్యోగ, ప్రవేశ పరీక్షల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకతను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని శ్రీనుబాబు ఖండించారు. వారిని బస్సుల్లో నిర్బంధించి తరలిస్తున్న సమయంలో కూడా విద్యార్థుల కోసం నినాదాలు చేయడం యావత్ దేశాన్ని ఆకట్టుకుందని అన్నారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి దేశ యువతకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో విద్యార్థులకు అండగా నిలిచి నిరంతరం పోరాటం కొనసాగిస్తామని దుద్దిళ్ల శ్రీనుబాబు స్పష్టం చేశారు.




# ధర్మాన్నికాపాడండి.. ధర్మేంద్ర ప్రధాన్ ను కాదు

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**నర్సంపేటరూరల్,ఖానాపూర్, జూలై 24, ప్రజా తీర్పు ప్రతినిధి:**

మనఅభిమాననాయకుడు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రజాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ బుధరావుపేటలో పలు స్కూళ్లను బందు చేసి నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా పల్స ప్రశాంత్ భూక్యా అనిల్ రాథోడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ... నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఘోరంగా విఫలమైన ఎన్.టీ. ఏ ను రద్దు చేయాలన్నారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన పాశవిక దాడిని ఖండించారు. దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన రాహుల్ గాంధీ పట్ల అమానుషంగా ప్రవర్తించడం అన్యాయం అన్నారు. అక్రమ అరెస్ట్ ను విద్యార్థి సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మాన్ని కాపాడుతాం అంటూ అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ధర్మేంద్ర ప్రధాన్ ను కాపాడటం సిగ్గు చేటన్నారు. తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమం తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నగరబోయిన మహేష్ జలిక లింగన్న ,సాజిద్ పాషా, కట్లోజు శివచారి, మల్సుర్, వంశీ, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అంశంపై రాష్ట్ర వ్యాప్త బందలో మంథనిలో విద్యార్థి సంఘాల ఆందోళన

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి..
- నీట్ విద్యార్థులకు న్యాయం చేసి జాతీయ పరీక్షల సంస్థను రద్దు చేయాలని డిమాండ్

**మంథని, జూలై-24 (ప్రజాతీర్పు)**



రాష్ట్ర వ్యాప్త విద్యార్థి సంఘాల బంద్‌లో భాగంగా మంథనిలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ నిర్వహించి విద్యార్థి సంఘాల నాయకులు ర్యాలీ చేపట్టి అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఆర్ల సందీప్, కెక్కర్ల సందీప్ మాట్లాడుతూ.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, జాతీయ పరీక్షల సంస్థను రద్దు చేయాలని, విద్యార్థి--యువజన నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పర్యావరణ శాస్త్రవేత్త సోనం వాంగ్‌చుక్ శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తుండగా ఆయన దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఆయన దీక్షకు మద్దతుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తుండగా వారిపై పోలీసులు విచక్షణారహితంగా దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా 22 లక్షలకు పైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాసి తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కనీస నైతిక బాధ్యత కూడా వహించడం లేదని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, వారి కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగా ఉండడం బాధాకరమని పేర్కొన్నారు. జాతీయ పరీక్షల సంస్థ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని, విద్యార్థులపై టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించి ఉద్యమాలను అణచివేయడం అత్యంత దారుణమని అన్నారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి ఉండగా, ఆయనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనకేసుకురావడం విచారకరమని విమర్శించారు. జాతీయ పరీక్షల సంస్థను పూర్తిగా రద్దు చేసి రాష్ట్రాలే స్వయం ప్రాతిపదికన ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని యువత, విద్యార్థులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమానికి మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కౌన్సిలర్ నూకల కమల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందెల రాజకుమార్, అఖిల్, మహేందర్, రణధీర్‌తో పాటు విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- పైపులైన్ లీకేజీలు, అక్రమ నల్లా కనెక్షన్లను అరికట్టాలి
- ఎల్ఎండీ నీటి నిల్వలపై నిత్య పర్యవేక్షణ.. నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- కలెక్టర్ చిత్ర మిశ్ర

**కరీంనగర్ జులై24 (ప్రజాతీర్పు ప్రతినిధి )**



ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మిషన్ భగీరథతో పాటు ఇతర తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల పరిధిలో రోజువారీ నీటి అవసరాలు, సరఫరా పరిస్థితులు, నీటి పొదుపు కోసం చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని కొత్తపల్లి--ఎలగందుల, బొమ్మకల్, విద్యారణ్యపురి, అలుగునూరు, చింతకుంట ప్రాంతాలతో పాటు ఇటీవల విలీనమైన గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో నీటి అవసరాలు, వినియోగం, సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఎల్ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, డెడ్ స్టోరేజ్ పరిస్థితి ఏర్పడకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లి--జంగంపల్లి ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే గంగాధర మండలంలోని నారాయణపూర్ చెరువు నీటిని గంగాధర, చొప్పదండి మండలాల తాగునీటి అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, పైపులైన్ లీకేజీలు, నిర్వహణ లోపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు రామ్‌కుమార్, సందీప్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.



# వాణినికేతన్ హై స్కూల్ లో ఘనంగా గోరింటాకు ఫెస్టివల్

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )జూలై 24**

విద్యార్థులలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మెహందీ ఫెస్ట్ - 2026 ఘనంగా జరిగింది వాణినికేతన్ హై స్కూల్ ఆవరణలో 'చేతులకు గోరింటాకు మనసుకు సంతోషం' అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమానికి విద్యార్థినీలు సంప్రదాయ దుస్తులలో హాజరై ఉత్సవంగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు, కళలు, సంస్కృతి సాంప్రదాయాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, పోటీత్వాన్ని పెంపొందించడానికి పాఠశాలలో తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తమదైన శైలిలో వివిధ రీతుల గోరింటాకు డిజైన్లను రూపొందించి పోటీలో ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి తూముకుంట శ్రీనిధి ఉపాధ్యాయినీలు సుమంగళి, శోభ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ,రేణుక,సునీత, స్వాతి, ఊష, ఉపాధ్యాయులు శ్రీనివాస్,రాజు, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంటలు అంటుకున్న సిలిండర్ తృటిలో తప్పిన పెను ప్రమాదం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)జులై 24**



అనంతారం గ్రామంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన వోల్లాల నర్సయ్య అంజవ్వ దంపతుల ఇంట్లో పండుగ సందర్భంగా అప్పాలు చేసేందుకు గ్యాస్ సిలిండర్ వెలిగించే సమయంలో ఒక్కసారిగా సిలిండర్ నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే మండుతున్న సిలిండర్‌ను ఇంటి బయటకు తీసుకువచ్చారు. అనంతరం దుప్పటి కప్పి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా వెంటనే అదుపులోకి రాలేదు. కొంతసేపటి తర్వాత మంటలు అదుపులోకి రావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. .సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ సిబ్బందికి సమాచారం అందించి వారిని అక్కడికి రప్పించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసే ఏజెన్సీ నిర్వాహకులు వినియోగదారులకు అందించే రెగ్యులేటర్లు,గ్యాస్ పైపుల గడువు (ఎక్స్‌పైరీ) తేదీలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గడువు ముగిసిన పైపులు,రెగ్యులేటర్లను వెంటనే కొత్తవి అందించేలా మరియూ రెగ్యులేటర్ మరియూ సిలండర్ వాచర్ టెస్ట్ చూపించాలని లేకేజి అయినప్పుడు కొత్త వాచర్ (రబ్బర్ )వినియోగదారులకు ఎప్పటికప్పుడు భద్రతా సూచనలు అందించి,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు



# తంగళ్లపల్లి లో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా

**సిరిసిల్ల జులై 24 (జాతీర్పు ప్రతినిధి )**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని తంగళ్లపల్లి మండలంలోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ ఎంపీపీ పడిగల మానస, శివ జ్యోతి, సర్దరోజు వేణుగోపాలరావు, అంకారపు రవీందర్, వెంకట రమణారెడ్డి, గుగ్గిల అంజనేయులు, కందుకూరి రామ గౌడ్, కక్కర్ల బాలయ్య, నవీన్ రావు, శ్రీకాంత్ రెడ్డి, లింగం తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే ధ్యేయం: 'మీ సురక్షా సహచారి' అవగాహన సదస్సు

**(వినోద్, నేరెడ్మెట్, ప్రజా తీర్పు మేడ్చల్ జిల్లా) జులై 24**



మహిళల భద్రత, రక్షణే ప్రధాన ధ్యేయంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ మరియు తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో 'మీ సురక్షా సహచారి' ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. శుక్రవారం నేరెడ్మెట్ లోని భగత్ సింగ్ నగర్, న్యూ విద్య నగర్ పార్కులో పోలీస్ శాఖ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. ఈ సందర్భంగా నేరెడ్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ వెంకటయ్య మరియు ఎస్.ఐ రమేష్ వారి బృందం పాల్గొని మహిళలకు పలు కీలక విషయాలపై అవగాహన కల్పించారు. సి ఐ వెంకటయ్య మాట్లాడుతు ఆపద సమయంలో మహిళలు తమను తాము ఎలా రక్షించుకోవాలి, పోలీస్ శాఖ అందిస్తున్న అత్యవసర సహాయ సేవలు మరియు 'మీ సురక్షా సహచారి ' ద్వారా లభించే రక్షణ వ్యవస్థల గురించి వివరంగా తెలిపారు. చట్టపరమైన హక్కులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని, ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. ?ఈ కార్యక్రమానికి స్థానిక మహిళా గ్రూపులు, సమైక్య గ్రూపుల నుంచి 100 మందికి పైగా మహిళలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. పోలీసు అధికారులు అందించిన సూచనలు, సలహాల పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమానికి ఎంతో గొప్ప స్పందన అందించారు. మహిళల సురక్షిత ప్రయాణానికి మరియు భద్రతకు ఈ రకమైన అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సమైక్య గ్రూపుల 1 ఁ 2 లీడర్స్ యాదమ్మ, జయమ్మ, సులోచన, గడ్డం శ్రీదేవి, రాజ్యలక్ష్మి, రమా, సులోచన, సునంద, భాగ్య, మరియు మహిళ గ్రూప్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పక్కాగా ఓటరు జాబితా: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 24**



జిల్లాలో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ శరవేగంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితాను పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా, డిజిటలైజేషన్ పురోగతిపై ఆయన పత్రిక ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు. 92.69 శాతం డిజిటలైజేషన్ పూర్తి జిల్లా వ్యాప్తంగా సర్ ప్రక్రియ ఓటర్ల వివరాలను ఆన్‌లైన్ చేసే డిజిటలైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 10,08,252 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 9,34,581 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. అంటే దాదాపు 92.69 శాతం పని పూర్తయిందని, మిగిలిన 73,671 మంది ఓటర్ల డేటాను కూడా త్వరలోనే సిస్టమ్‌లో అప్‌లోడ్ చేస్తామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరి వివరాలు సరిగ్గా ఉండేలా చూసేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 1,205 పోలింగ్ కేంద్రాలకు గానూ,ప్రతి బీఎల్వో తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సరిచూస్తున్నారని, కొత్త ఓటర్ల నమోదుతో పాటు చనిపోయిన వారు, శాశ్వతంగా ఇళు మారిన వారి వివరాలను ఒకటి కంటే ఎక్కువ చోటూ ఓటు ఉన్నవారిని ఎప్పటికప్పుడు గుర్తించి నమోదు చేస్తున్నారని వివరించారు. లిఅర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా ఓటరు కార్డుల్లో తప్పులు దొర్లకుండా, డూప్లికేట్ ఓట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. సాంకేతికతను ఉపయోగించుకుని ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. మొత్తం ఓటర్లు: 10,08,252 డిజిటలైజేషన్ అయిన వారు: 9,34,581 ఇంకా కావాల్సిన వారు: 73,671 డిజిటలైజేషన్ శాతం: 92.69 % బీఎల్వోలు/పోలింగ్ బూతులు: 1,205



# మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని రోడ్డుపై మృతదేహంతో భారీ ఆందోళన

**హుస్నాబాద్ జులై 24 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురుమామిడి, మండలం రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతామని ఆందోళనకు గురై గుండెపోటుతో మృతి చెందిన చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన బుర్ర మధురవ్వ కుటుంబానికి న్యాయం జరగాలని సుందరగిరి ప్రధాన రహదారిపై బంధువులు గ్రామస్తులు శుక్రవారం మృతదేహంతో రాస్తారోకో నిర్వహించారు. మృతురాలు బుర్ర మధురవ్వ పూర్తి నిరుపేద కుటుంబం కావడంతో వారు ఇల్లు కోల్పోతే ప్రత్యామ్నాయం ఏమీ లేదని, వారికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని బంధువులు గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిగురుమామిడి తాసిల్దార్ కనకయ్య ఘటన స్థలానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో వారితో చర్చించి పై అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని అన్నారు అనంతరం నిరసన విరమిచ్చుకున్నారు. గంటకు పైగా హుస్నాబాద్, కరీంనగర్ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో పోలీసులు భారీ ఎత్తున మొహరించారు తిమ్మాపూర్, మానకొండూర్ సీఐలు బొల్లం రమేష్, శ్రీలత, చిగురుమామిడి ఎస్ఐ జగదీశ్వర్ పోలీసులు . ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు అడ్వకేట్ బాకం సంపత్, వివిధ పార్టీల నాయకులు నాయకులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్... మోడీ మాస్టర్ ప్లాన్?

- లోక్‌సభ సీట్ల పునర్విభజనతో కొత్త రాజకీయ సమీకరణాలు
- వ్యూహాత్మక అడుగులతో ఎన్డీఏ, అప్రమత్తమైన ప్రతిపక్షం

**దూడం శ్రీశైలం ఫ్రీలన్స్ జర్నలిస్ట్, జగిత్యాల**

'రాజు యుద్ధం మొదలుపెట్టే ముందు కత్తి మెరవదు... వ్యూహమే ముందుగా మెరుస్తుంది." ప్రస్తుతం భారత రాజకీయాల్లో డీలిమిటేషన్ అంశం చుట్టూ ఇదే చర్చ నడుస్తోంది. పైకి చూస్తే ఇది నియోజకవర్గాల పునర్విభజన మాత్రమే. కానీ లోతుగా పరిశీలిస్తే దేశ రాజకీయ శక్తి సమీకరణాలు, కేంద్ర--రాష్ట్ర సంబంధాలు, భవిష్యత్ ఎన్నికల గణితాన్ని ప్రభావితం చేసే కీలక రాజ్యాంగ ప్రక్రియ. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 81, 82, 170 ప్రకారం డీలిమిటేషన్‌కు రాజ్యాంగబద్ధమైన ఆధారం ఉంది. 1971 జనాభా లెక్కల తర్వాత రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్ల పంపిణీని తాత్కాలికంగా నిలిపివేయగా, ఆ గడువు 2026తో ముగియనున్న నేపథ్యంలో ఈ అంశం మళ్లీ జాతీయ చర్చకు వచ్చింది. ప్రతి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది ప్రజాస్వామ్య సూత్రం. అయితే జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం కలగకూడదని దక్షిణాది రాష్ట్రాలు వాదిస్తున్నాయి. మరోవైపు అధిక జనాభా ఉన్న రాష్ట్రాలు తమ జనాభాకు తగిన ప్రాతినిధ్యం కోరుతున్నాయి. ఈ రెండు వాదనలూ రాజ్యాంగ స్ఫూర్తితో ముడిపడి ఉండటంతో సమతుల్య పరిష్కారం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. రాజకీయంగా చూస్తే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ ప్రక్రియను వ్యూహాత్మకంగా ముందుకు తీసుకెళ్లే అవకాశముందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే పార్లమెంట్‌లో సంఖ్యాబలం మాత్రమే కాకుండా రాష్ట్రాల విశ్వాసాన్ని గెలుచుకోవడం కూడా అంతే కీలకం. ప్రతిపక్షం మాత్రం డీలిమిటేషన్ పేరుతో సమాఖ్య స్ఫూర్తికి భంగం కలగకూడదని, జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు అన్యాయం జరగరాదని వాదిస్తోంది. అదే సమయంలో ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలనే రాజ్యాంగ సూత్రాన్ని కూడా విస్మరించలేమని పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో మరో ప్రతిపాదన కూడా చర్చకు వస్తోంది. ప్రస్తుతం ఉన్న రాష్ట్రాల లోక్‌సభ స్థానాలను తగ్గించకుండా మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచితే సమతుల్యత సాధ్యమవుతుందా? అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. దీనివల్ల జనాభా పెరిగిన రాష్ట్రాలకు అదనపు ప్రాతినిధ్యం లభించడంతో పాటు, ప్రస్తుతం ఉన్న రాష్ట్రాల ప్రాతినిధ్యం కూడా తగ్గకుండా ఉండే అవకాశం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. డీలిమిటేషన్ ప్రభావం కేవలం సీట్ల సంఖ్యకే పరిమితం కాదు. ప్రాంతీయ పార్టీల బలం, ఎన్నికల వ్యూహాలు, కేంద్ర--రాష్ట్ర సంబంధాలు, జాతీయ రాజకీయ సమీకరణాలపై కూడా దీని ప్రభావం ఉండే అవకాశం ఉంది. అందుకే ఇది పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాకుండా భారత ప్రజాస్వామ్య భవిష్యత్తును ప్రభావితం చేసే కీలక నిర్ణయంగా మారింది. చివరికి ప్రశ్న ఒక్కటే---డీలిమిటేషన్ సమాన ప్రాతినిధ్యానికి మార్గం చూపుతుందా? లేక కొత్త రాజకీయ విభేదాలకు దారితీస్తుందా? దీనికి సమాధానం పార్లమెంట్ చర్చలు, రాజకీయ సంప్రదింపులు, రాజ్యాంగబద్ధ నిర్ణయాల ద్వారానే లభిస్తుంది. ప్రజాస్వామ్యంలో సంఖ్యలు ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలవు. కానీ విశ్వాసమే దేశాన్ని ఏకం చేస్తుంది. అదే డీలిమిటేషన్ విజయానికి అసలైన ప్రమాణం.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మద్దతుగా నీట్ పేపర్ లీక్ చలో ఇంద్రపార్క్

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )జూలై 24**




నీట్ పేపర్ లీక్ పై పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జి మరియు కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అణచివేత ను నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన చలో ఇందిరా పార్క్ ధర్నాలోఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాపరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు,మీసరగండ్ల అనిల్ కుమార్,ఎండీ సాదుల్,ర్యాగటి రమేష్, సావనపల్లి అనిల్, రడం ప్రవీన్, కుడుముల నాగరాజు,ఓర్పుల రాములు, పండుగ భాస్కర్, మల్యాల శేఖర్, చిలువేరు బాలాజి ,పత్రి అంజయ్య,ఎండీ సమీర్, రాజేందర్, శ్రీను, ప్రేమ్, పీటర్ కాంత్, బర్ల రమేష్,కట్కూరి ప్రభాకర్,గజ్జెల దేవరాజు,ప్రకాష్, రడం శ్రీనివాస్,రడం సుమిత్ తదితరులు పాల్గొన్నారు

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020